ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 25, 2011

పధ్నాల్గవ సమావేశము, సంపుటము III, నంబరు. 6

వికృతి నామ సం. ఫాల్గుణ బ. 6

**FRIDAY, THE 25TH MARCH, 2011**

**FOURTEENTH SESSION, VOLUME III, NO.6**

**4 CHAITRA, 1933 S.E.**

*****


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ చైర్మన్** | ః | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | ః | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
# అధికార నివేదిక
## శుక్రవారం, మార్చి 25, 2011

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు ః

4. జెఎల్‌సి నియామకం గురించి చర్చ.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
**2011,** మార్చి **25** వ తేది, శుక్రవారం
పధ్నాల్గవ సమావేశపు పద్ధెనిమిదవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

*( సభ సమావేశమవగానే ప్రతిపక్ష సభ్యులు తమ ఎడ్జార్న్‌మెంట్ మోషన్లను చర్చకు చేపట్టవలసిందిగా కోరుతూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు. )*

---

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః ఛైర్మన్ సార్...

MR. CHAIRMAN: Now, Question Hour. Today, I have received four adjournment motion notices.

The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu & Others regarding to request Government of India to introduce Open Voting System in MLC Elections on par with elections to Rajya Sabha to prevent cross voting system and anti party activities and to take necessary action to eliminate undue money power by constituting Joint Legislature Committee on the utility of Government Lands allotted to the Private Companies is disallowed.

The second adjournment motion notice given by Sri Puvvada Nageswara Rao Garu & Others regarding need to discuss about the findings of Hon'ble High Court of Andhra Pradesh on Sri Krishna Committee Report Especially on eighth schedule of the said Report is disallowed.

The third adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding need to take necessary steps on sale of illicit Liquor and cancellation of Belt Shops and protection of Taddy Tappers in the State is disallowed.

The fourth and last adjournment motion notice given by Sri Pochim Reddy Subba Reddy Garu regarding need to make certain amendments to Act. Nos. 37/2005 and 1/2005 with regard to aided Teachers and Language Pandits prospectively as per the agreement reached between the then Chief Ministers and Leaders of JACTO is disallowed.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్టణం)ః సార్, మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌లు ఇవ్వడం జరిగింది. ప్రధానంగా శాసనమండలి తాలూకు ఎన్నికల గురించి తగినటువంటి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మన మీద వుంది. శాసన మండలిలో, భవిష్యత్తులో శాసన మండలి తాలూకు ఎన్నికలు సజావుగా, సక్రమంగా డబ్బు ప్రమేయం లేకుండా జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మనందరి మీదా వుంది.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు గారు తమ స్థానం నుండి ముందుకు వచ్చి నిలబడి వున్నారు)

MR.CHAIRMAN: Mr. Lakshmana Rao, please go to your seat. The House should be in order. In the beginning also.. ఇంతసేపూ అక్కడ వున్నారు. మళ్లా హౌస్ బిగెన్ అయిన తరువాత వచ్చి మాట్లాడతారు. There must be some discipline. What is this? హౌస్‌ని అంత లైట్‌గా తీసుకోవద్దు.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు గారు తిరిగి తమ స్థానంలో కూర్చున్నారు)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (నెల్లూరు)ః మేం టీచర్లం సార్. గంట కొట్టగానే లోపలున్నాం.

మిస్టర్ ఛైర్మన్ః నేను చెప్పింది లక్ష్మణరావు గారిని గురించి. మీరు ఎవరినని అనుకుంటున్నారో! లక్ష్మణరావు గారిని గురించి అంటే అర్థమైంది మీకు. చెప్పండి వీరభద్రరావు గారూ, ఇంటరప్షన్ అయ్యింది.

శ్రీ దాడి వీరభద్రరావుః ఫర్లేదు సార్. You are welcome ఇటీవల జరిగిన ఎన్నికలను చూస్తే పెద్దల సభ మీద ప్రజలకు గౌరవం పోయే పరిస్థితి రావడం జరిగింది. రేపు మనమందరం కూడా బాధపడేటటువంటి పరిస్థితులు మనం చూస్తున్నాం. అంటే డబ్బిస్తేనే తప్ప ఓట్లు వేయని పరిస్థితులు, డబ్బుకు ఓట్లు అమ్ముడుపోయే పరిస్థితులు. అటువంటి అమ్మకాల ద్వారా ఇక్కడ శాసనసభ్యులుగా, శాసన మండలి సభ్యులుగా వస్తే మనపట్ల వాళ్లకు గౌరవం ఏముంటుంది సార్? ప్రజలకు ఇది పెద్దల సభ అనేటువంటి గౌరవమేమైనా వుండేటటువంటి పరిస్థితులున్నాయా సార్?

CHAIRMAN: You have given adjournment motion, which I have already disallowed. But, one point is that "Open voting System" which you are demanding.

శ్రీ దాడి వీరభద్రరావుః ఎస్ సార్. దానికొక తీర్మానం చేయాలి. ఓపెన్ ఓటింగ్ సిస్టం అనేది రాజ్యసభలో ప్రవేశ పెట్టడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ః దాన్నీ, దీన్నీ కలిపి అన్ని విషయాలూ దీన్లోనే ముడిపెట్టకండి. రాజ్యసభలో వున్నా, లేకపోయినా that is a different issue.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, నా తాలూకు సబ్మిషనేమంటే ఎన్నికలు సజావుగా, డబ్బు ప్రమేయం లేకుండా జరగాలన్నట్లయితే ముందు చట్టాలను మార్చడమన్నది ఒకటి. రెండవది, ఇదంతా కూడా అనాయాచితంగా వచ్చే డబ్బు. అలా అనాయాచితంగా వచ్చిన డబ్బు సర్క్యులేషన్లో వుండటం వల్ల ఈ ప్రమాదం ఏర్పడి మనుషులను ఇష్టారాజ్యంగా కొనుగోలు చేసే పరిస్థితులు రావడమనేది జరుగుతోంది. కాబట్టి, దీన్ని అరికట్టడానికి, విచ్చలవిడిగా పంచిన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాల్సిన అవసరముంది. ఇది సీఎం గారు రెవ్యూ చేస్తున్నారని ప్రభుత్వం చెబుతోంది. ఇవన్నీ రావడం జరుగుతోంది. సీఎం గారి రెవ్యూలో

అధికారులు వారిని తప్పుదోవ పట్టిస్తున్నారు. ఏమని తప్పుదోవ పట్టిస్తున్నారంటే – సెజ్‌లను రద్దు చేసే అధికారం మనకుందా అని సీఎం గారు ప్రశ్నిస్తే, సెజ్‌లను రద్దు చేసేటటువంటి అధికారం మనకు లేదని వాళ్లు చెప్పడం జరుగుతోంది. అయితే, సెజ్‌లను నోటిఫై చేసే అధికారం మాత్రమే కేంద్ర ప్రభుత్వానికి వుంది. సెజ్‌లకిచ్చిన భూములేవైతే వున్నాయో, లేదా పరిశ్రమలకిచ్చిన భూములేవైతే వున్నాయో ఆ భూములు వినియోగంలోకి రాకపోతే, వాటిని రద్దుచేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదండీ? రాష్ట్ర ప్రభుత్వానికి అధికారమే లేదని అధికారులు ముఖ్యమంత్రి గారికి సమీక్షలో సజెస్ట్ చేయడమనేది జరుగుతోంది. ఎందుచేతనంటే ఆవేళ అధికారులు కూడా ఇందులో భాగస్వాములే. అదే అధికారులు ఈవేళ కూడా సీఎం గారి పేషీలో వుంటున్నారు. వాళ్ల టైంలో ఈ భూముల పందేరాన్ని వాళ్లే చేసారు కాబట్టి, ఈవేళ ముఖ్యమంత్రి గారిని కూడా మిస్‌లీడ్ చేసి, వాటినేమీ రద్దుచేయడానికి వీల్లేదనే సూచనని వాళ్లు ఇవ్వడమనేటటువంటిది జరుగుతోంది. కాబట్టి, we have no confidence in the Bureaucracy. దయచేసి, జాయింట్ లెజిస్లేచర్ కమిటీ ఏర్పాటు చేసినట్లయితే, లెజిస్లేటర్లు స్టడీ చేస్తారు సార్. Let them Study Sir.

గతంలో డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఓబుళాపురం గురించి స్టడీ కమిటీని పంపడం జరిగింది. మనమందరం కూడా చూచి, రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. అదేవిధంగా ఈ మధ్య వున్న ఇష్యూస్‌లో కూడా మనకు తెలుగు లిటరేచర్ గురించి ఒక జాయింట్ లెజిస్లేచర్ కమిటీని వేయడం జరిగింది. స్టాండింగ్ కమిటీస్ స్టడీ చేయడం జరిగింది. ఇవన్నీ కూడా స్టడీ చేసి, రీజనబుల్‌గా మనం పనిచేస్తున్నాం. పనిచేసేటటువంటి శాసన సభ్యుల తాలూకు పనిని ఎక్స్‌ట్రాక్ట్ చేయడంలో ఈ ప్రభుత్వం ముందుకు రావాల్సిన అవసరముంది. అందుచేత సజావుగా ఎన్నికలు జరగాలంటే దీనికి రెండింటికీ లింకుంది. ముందు తీర్మానమనేది ప్రవేశపెట్టాలి. దీనికి ఓపెన్ ఓటింగ్ సిస్టం ప్రవేశపెడుతూ, కేంద్ర ప్రభుత్వం తగినటువంటి చట్టసవరణ చేయాలనేటటువంటిది మా తాలూకు అభిప్రాయం.

MR. CHAIRMAN: You come with a Non-Official Resolution, let us discuss on Open Voting System.

శ్రీ దాడి వీరభద్రరావుః ప్రభుత్వం ముందుకు రావాల్సిందిగా కోరుతున్నాను సార్. నాన్ అఫీషియల్ రెజల్యూషన్‌కి ఏముంది సార్? ప్రభుత్వం ఒక రెజల్యూషన్ పెడితే ..

MR.CHAIMAN: You know that the Hon'ble Chief Minister has already gone on record on Open Voting System.

శ్రీ దాడి వీరభద్రరావుః అఫీషియల్ రెజల్యూషన్‌తో ప్రభుత్వాన్ని ముందుకు రమ్మంటున్నాం సార్.

మిస్టర్ ఛైర్మన్ః డిస్కస్ చేద్దామండీ.

SRI. S. VIJAYARAMA RAJU (పాతపట్నం) : Have you allowed the discussion? మీరు అలౌ చేశారా సార్?

మిస్టర్ ఛైర్మన్ః దేనిమీదండీ.

శ్రీ శత్రుచర్ల విజయరామ రాజు: గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు ఈ విషయం మీద మాట్లాడుతున్నారు. మరి మీరేమో వారిచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ డిసెలో చేశామని చెప్పారు.

మిస్టర్ ఛైర్మన్: ఓపెన్ ఓటింగ్ సిస్టం మీద మాట్లాడుతున్నారండీ.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, రూల్స్ ప్రకారంగా...

మిస్టర్ ఛైర్మన్: ఇక అయిపోయిందండీ. దాడి వీరభద్రరావు గారూ, నాగేశ్వరరావు గారూ మీరు చెప్పండి.

శ్రీ దాడి వీరభద్రరావు: కాదు సార్. మంత్రి గారు ప్రతిసారీ కూడా వారం రోజుల నుండి అదే విషయం లేవనెత్తుతున్నారు. వారికి నేను సమాధానం చెప్పాల్సిన అవసరం వుంది. మా ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌లౌ చేసినప్పటికీ కూడా, అది డిస్‌లౌ చేయడానికి వీల్లేదు, చేయాల్సిన అవసరముందని సబ్మిట్ చేసేటటువంటి ప్రొవిజన్ కూడా రూల్స్‌లో మాకుంది. కాబట్టే నేను చెబుతున్నాను. దానికి, మంత్రి గారు లేచి మీరు అలౌ చేశారా, లేదా అని అడగడమనేది సరికాదు. మాకు రూల్స్ తెలియకపోలేదు. రూల్స్ తెలిసుండే, రూల్స్‌కు లోబడే మేము మాట్లాడటమనేది జరుగుతుంది. కాబట్టి, రూల్స్‌కు అతీతంగా మేము మాట్లాడేది లేదు. రూల్స్‌కు అతీతంగా తమరు అలౌ చేస్తేనే తప్పు మాకు అటువంటి అవకాశం లేదు. దయచేసి జెఎల్‌సిని అపాయింట్ చేయాలి. రెండవది, అఫీషియల్ రెజల్యూషన్‌తో కేంద్రంలో బిల్లును తీసుకురావాల్సిందిగా, అమెండ్‌మెంట్ తీసుకురావాల్సిందిగా ఓపెన్ ఓటింగ్ సిస్టం ఇంట్రడ్యూస్ చేయడానికి తగినటువంటి చర్యలు తీసుకోవాల్సిందిగా, కోరుతున్నాను సార్.

SRI. PUVVADA NAGESWARA RAO (ఖమ్మం): Sir, with your permission. అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలుగా విభజించాలని..

మిస్టర్ ఛైర్మన్ : ఇది నిన్న కూడా వచ్చిందే కదా? నాగేశ్వరరావు గారు మళ్లా మీరు..

SRI. PUVVADA NAGESWARA RAO : Sir, with your permission same matter, same Member cannot raise it, even then, my submission is to accept in view of the urgency. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు మనం ఇరవై కోట్లు, అలాగే కేంద్ర ప్రభుత్వం ఇంకా కొంత డబ్బిచ్చి ఒక కమీషన్‌ను వేశారు. ఆ కమీషన్ న్యాయసమ్మతంగా వుంటుందని అందరూ భావించారు. కానీ, టెర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌తో సంబంధం లేకుండా అవసరానికి మించి వాళ్ల పరిధి దాటి కామెంట్స్ చేస్తూ తెలంగాణా వస్తే ఉగ్రవాదం వస్తుందని, మతోన్మాదం వస్తుందని, ఇంకేదో వస్తుందని చెప్పేటటువంటి expressions, inner story and inner side of that person... దయచేసి, ఇక్కడ అన్యాయం జరుగుతుంది సార్.

మిస్టర్ ఛైర్మన్: సీతారాములు గారూ...

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః సార్, మీరు వినగలిగితే మా అభిప్రాయాన్ని ఆంధ్రదేశానికి వినిపిస్తాము. లేదంటే మానేస్తామండీ. With your permission. శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టులో ఈ 8 వ పాయింట్ ఏదైతే చెప్పారో అది రహస్యంగా వుంచాలని, పబ్లిష్ చేయకూడదని చెప్పారు.

ఉ.10.10.

Ultimately High Court has given permission. అది ఇప్పుడు బయటపెట్టారండి. సార్, the two colours of the Sri Krishna Committee is coming out. అందరికీ తెలియాల్సిన విషయమేమంటే నాగర్‌కోయిల్ ఎక్కడుంది? ప్రాజెక్టులు ఎక్కడ ఉన్నాయండీ గోదావరి బేసిన్‌లో ఉన్నాయా? కృష్ణా బేసిన్‌కు సంబంధించిన ప్రాజెక్టును గోదావరి బేసిన్‌లో ఉన్నట్లు రాసినటువంటి ఫ్యాక్ట్స్. ఈ ఫ్యాక్ట్స్ మీద కూడా ఆధారపడలేదు. ఎవరో ఇచ్చిన రిపోర్టుల మీద ఆధారపడి రిపోర్టు సబ్మిట్ చేశారు. ఇది అన్యాయం, అక్రమమని భావిస్తున్నాం కనుక రెగ్యులర్ బిజినెస్‌ను, సభను వాయిదా వేసి ఈ అంశంపై చర్చించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః సీతారాములుగారూ, బెల్ట్ షాపుల విషయం ప్రతి సెషన్స్‌లోను వచ్చింది.

శ్రీ చేరుపల్లి సీతారాములు (నల్గొండ)ః అధ్యక్షా, ఊర్లల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయి. వాటిని కంట్రోలు చేయాలి కదా. సభలో ఒకసారి చర్చ జరిగిన తరువాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటే సమస్య వచ్చేదే కాదు.

MR CHAIRMAN : This question is posted for answer tomorrow.

శ్రీ చేరుపల్లి సీతారాములుః సార్, ప్రతిసారీ చర్చ జరుగుతోంది అమలుజరగడంలేదు. సార్, మైక్ ఇవ్వండి.

MR CHAIRMAN : It will come, It will come.

శ్రీ చేరుపల్లి సీతారాములుః మైక్ లేకపోతే ఎలా సార్ చెప్పడం? నా వాయిదా తీర్మానం విషయం ఇంకా చెప్పలేదు.

మిస్టర్ ఛైర్మన్ ః నేను అలౌ చేస్తేనే కదా మీరు మాట్లాడేది. మైక్ ఇస్తే మీరు మాట్లాడతారు.

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములు ః మొత్తం ప్రజానీకానికి సంబంధించిన అంశం. బెల్ట్ షాపులను రద్దు చేయడం, అక్రమ మద్యాన్ని అరికట్టడం, కల్లుగీత వృత్తిని కాపాడడం వంటి అంశాలపై నేను వాయిదా తీర్మానాన్ని ఇచ్చాను. రాష్ట్రంలో 6569 లైసెన్స్‌డ్ షాపులుంటే, లక్షా యాభై వేల బెల్టు షాపులు పనిచేస్తున్నాయి.

వీటికి నాటుసారా కూడా తోడవ్వడం వల్ల అనారోగ్యానికి గురై గ్రామాలలోని యువకులు చనిపోతున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు.

రాష్ట్రంలోని లక్షా యాభై వేల మంది కల్లుగీత కార్మికులకు పనిలేకుండా పోయింది. ప్రభుత్వమేమో సారా మీద, మద్యం మీద ఎలా లాభం వస్తుందని ఆలోచిస్తుందే తప్ప కల్లుగీత కార్మికుల వృత్తి గురించి పట్టించుకోవడం లేదు. వీటిపై చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సుబ్బారెడ్డి గారూ.......

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కర్నూలు, కడప, అనంతపూర్ ) : అధ్యక్షా, మేము కౌన్సిల్‌కి వచ్చి నాలుగు సంవత్సరాలైంది. ముగ్గురు ముఖ్యమంత్రులు ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చకపోవడంపై నేను వాయిదా తీర్మానాన్ని ఇచ్చాను. రాష్ట్రంలో ఉన్న పదిహేడు వేల మంది ఎయిడెడ్ టీచర్స్ గురించి, భాషా పండితులకు సంబంధించిన యాక్ట్ వన్ గురించి ముఖ్యమంత్రులు ఇచ్చిన హామీలు, కౌన్సిల్‌లో ఇచ్చిన హామీలు జీవోల రూపంలో రాకపోతే మేము ఇక్కడ ఉండడం ఎందుకు సార్ ?

మిస్టర్ ఛైర్మన్ : మీకు తొందరెక్కువండీ, నేను చెప్పేది వినండి. This question is posted for answer tomorrow. ఇంక ఇప్పుడెందుకు మాట్లాడడం?

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : క్వశ్చన్ కాదు సార్. కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డిగారు, రోశయ్యగారు అగ్రిమెంట్ ఇచ్చారు.

MR CHAIRMAN : This matter is coming tomorrow in the form of short question for answering. ఇప్పుడు అవసరం ఎందుకు? ఇప్పుడెవరు ఆన్సర్ ఇస్తారు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: రేపు మంత్రిగారు వస్తారు కాబట్టే రేపైనా ఆన్సర్ ఇస్తారని మాట్లాడుతున్నాము.

MR CHAIRMAN: I have already posted.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: పదిహేడువేల మంది టీచర్లు పెన్షన్ రాకపోవడంవల్ల ఆవేదనతో ఉన్నారు.

మిస్టర్ ఛైర్మన్: వస్తుందంటున్నాను కదా... tomorrow it is coming, సుబ్బారెడ్డిగారూ మీరు ఏదో మాట్లాడాలనుకుంటారు కానీ రేపు పొద్దున వస్తుందంటున్నాము కదా.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: ఉన్నదే ఇంక నాలుగు రోజులు ఇప్పుడైనా మాట్లాడకపోతే ఎలా సార్?

మిస్టర్ ఛైర్మన్ : అయితే రోజూ మాట్లాడతారా? మనం సక్రమంగా ఉంటే ఇబ్బందేమీ ఉండదు. రేపు మీ క్వశ్చన్ వస్తుంది.

(అంతరాయం)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి ః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం కాబట్టి ప్రభుత్వం మీద ఒత్తిడిచేసి రేపు ఉత్తర్వులు ఇప్పించండి. లేకపోతే రేపు పోడియం దగ్గర కూర్చోవలసి వస్తుంది.

(సర్వశ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి, పోచింరెడ్డి సుబ్బారెడ్డి, కె.ఎస్ లక్ష్మణరావు, విటపు బాలసుబ్రహ్మణ్యంలు వారి వారి స్థానాలలో నిలబడి అందరూ కలిసి ''ఈ అంశం రేపు సెటిల్ కాకపోతే పోడియం వద్దకు వస్తామని'' తెలియజేశారు.)

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ః లక్ష్మణరావుగారూ, ఈ క్వశ్చన్ రేపు వస్తుంది కూర్చోండి.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) ః అధ్యక్షా, మీ సమక్షంలోనే మీటింగ్ జరిగింది. అయినా ఫలితం జరగలేదు.

(అంతరాయం)

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః రేపు మళ్ళీ వాయిదా పడుతుంది. షార్ట్ డిస్కషన్‌లో అయినా ఈ అంశంపై చర్చ జరగాలి.

మిస్టర్ ఛైర్మన్ః అయితే ఇప్పుడే డిస్కషన్ చేయమంటారా ?

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః విషయం చెబుతున్నానుసార్.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః రామిరెడ్డి గారూ..

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం) ః మా సభ్యులు చెప్పినదానితో మేము కూడా నూటికి నూరుపాళ్ళు ఏకీభవిస్తున్నాము. రేపు ఒక్కరోజు టైం తీసుకోండి. రేపు మాత్రం ఖచ్చితంగా ఈ అంశంపై సీరియస్ డిబేట్ జరుగుతుంది సార్. అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద ఒక్క మాట. మొన్న 9 చోట్ల మాత్రమే ఎన్నికలు జరిగాయి. దానిగురించి పేపర్లో చదివాం. రాబోయే మే, జూన్, జులై నెలలో చాలా చోట్ల స్థానిక సంస్థలకు, బాడీస్‌కు ఎన్నికలు జరగబోతున్నాయి. అప్పుడైనా డబ్బు పంపిణీ నిరోధానికి చర్యలు తీసుకోవడం ఒకటి, రెండవది జెఎల్సీ వేయడం, ఈ రెండింటి మీద ఖచ్చితంగా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలి అధ్యక్షా.

MR CHAIRMAN: Mr. Setharamulu garu please put your question pertaining to the Hon'ble Minister for Handlooms.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, ఎన్నికలలో డబ్బుకు సంబంధించి చర్యలు తీసుకోవడానికి రెండు విధానాలున్నాయి సార్. ఒకటి ఓపెన్ ఓటింగ్ సిస్టం పెట్టి అఫీషియల్‌గా రిజర్వేషన్ తీసుకురావడం, రెండవది జెపిసిని అప్పాయింట్ చేసి అడ్డదిడ్డంగా ఇచ్చిన భూములమీద రివ్యూ చేయాల్సిన అవసరం ఉంది. వీటన్నింటినీ పరిశీలన జరపడానికి ఒక కమిటీ వేసి, అక్రమంగా సంపాదించిన సంపాదన మీద ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. లేకపోతే వీటిని అరికట్టడం కష్టం. దయచేసి సభను కొంతసేపు అడ్జర్న్ చేసి దీనిమీద ప్రభుత్వం తాలూకు నిర్ణయాన్ని చెప్పమనండి.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు): అధ్యక్షా, నిన్న మొన్న చూశాం. ఒక్క పాయింట్ మీదనే కొన్ని రోజులుగా సభ ఆగిపోవడం మంచిది కాదు, సాంప్రదాయం కాదు. మూడు రోజుల నుండి చూస్తున్నాం ఏ అంశం చర్చించకుండానే సభ వాయిదా పడుతోంది. ఇది మంచిది కాదు. చర్చ పెట్టండి అప్పుడు జెపిసీ కానీ, కమిటీ కానీ వేస్తారు తరువాత చూద్దాం.

మిస్టర్ ఛైర్మన్ః మినిస్టర్ గారూ....

డా.జె.గీతారెడ్డి (జహీరాబాద్) ః అధ్యక్షా, ఇది పెద్దల సభ. చాలా గౌరవప్రదమైన సభ, గౌరవప్రదమైన సభ్యులు. మరి వారందరికి తెలిసిందే. చర్చ అనేది ముందు జరగాల్సిందే. చర్చకు మేమేమీ భయపడడం లేదు, వెనుకాడడం లేదు. ఎవరినీ కప్పిపుచ్చడం లేదు. ఏమైనా పొరపాట్లు ఉంటే అందులో రెక్టిఫై చేయడానికి మేము ముందుంటాం కాబట్టి చర్చ జరగడమనేది, its very healthy tradition sir. చర్చ జరపకుండా అలా వెళ్ళడం తప్పు. నిజానికి వాళ్ళు చెప్పకుండానే అన్ని యాక్షన్స్ తీసుకొని ఎన్నో భూములను మేము రిటర్న్ తీసుకోవడం జరిగిందనీ, కొన్నింటిని క్యాన్సిల్ చేయడం జరిగిందని కూడా ఈ సభలోనే ఇంతకుముందే నేను చెప్పడం జరిగింది.

అలాగే గౌరవ సభ్యులు అడిగినవాటికి ఆన్సర్ చేసే అవకాశం ఇవ్వాలి. అంతేగాకుండా వాళ్ళ ప్రశ్నకి క్లారిఫికేషన్ కూడా ఇస్తాం సార్. ఇవాళ industry policy is best in the country అని అందరూ కూడా మమ్మల్ని కొనియాడుతున్నారు. So many surveys like... U.S based surveys కూడా best performance in Andhra Pradesh అని వాళ్ళు కూడా మమ్మల్ని కొనియాడుతున్నారు. డౌట్స్ ఉంటే తీసుకురండి చెప్తాము. అసెంబ్లీలో స్టేట్‌మెంట్ పెట్టాము, ఇక్కడ కూడా పెడతాము, దేనిమీద కావాలిసార్ వీళ్ళకి. Committee will come only after negotiations provided it is necessary. Again and again, I am appeal to them Sir, to go for a debate and discussion is a very healthy trend.

(అంతరాయం)

MR CHAIRMAN: I am not allowing anybody, no mike to anyone. డిస్కషన్‌లో చెప్పవచ్చు కదా ఇవన్నీ.

ఉ.10.20,

శ్రీ పువ్వాడ నాగేశ్వరారావు: అధ్యక్షా, one way గా పోవచ్చాండీ, which has not been stated by the Hon'ble Minister.

MR.CHAIRMAN :You come with the Motion and then I will examine to what extent discussions can be held. I am not allowing anybody to discuss on this and only the Minister is allowed to say that they are ready for discussion.

(The Hon'ble Leader of the Opposition and TDP Party Members rushed to the podium and started raising slogans such as " We want JLC, we want JLC").

Now the House is adjourned for half an hour.

(The House then adjourned at 10.23 a.m.)

ఉ.11.10

**(The House re-assembled at 11.18 a.m. with the Hon'ble Chairman in the Chair)**

MR. CHAIRMAN: All the questions are deemed to have been answered.

WILL THE MINISTER FOR HANDLOOMS AND TEXTILES, PUBLIC ENTERPRISES BE PLEASED TO STATE:-

QUESTION

(a) Whether the House Committee of the Assembly Constituted during 2005 to study the privatization of Nizam Sugar Factory has submitted its report ; and

(b) If so, the action taken thereon ?

Dr. P. Shanker Rao
Minister for Handlooms & Textiles, Public Enterprises.

PUBLIC ENTERPRISES (PE-I) DEPARTMENT

ANSWER

(a) Yes Sir, the House Committee was Constituted vide Assembly Bulletin No.89, dated 31.8.2004 to enquire into certain Irregularities by the Private Management of Nizam Sugars Limited. The Committee submitted its report on 31.8.2006.

(b) Government having considered the report of the House Committee and advise tendered by the Learned Advocate General have Constituted a Committee of Officials vide G.O.Ms.No.3, P.E.(I), dated 15.7.2008 to renegotiate the terms and conditions of Joint Venture Agreement between Nizam Sugars Limited and Delta Paper Mills. The Committee is examining the issue and is in active process.

(A)

GOVERNMENT OF ANDHRA PRADESH

**ABSTRACT**

PUBLIC ENTERPRISES DEPARTMENT - House Committee on Nizam Sugars Limited- Constitution of Committee of officials to renegotiate the terms and conditions of the Joint Venture Agreement dated 28-08-2002 entered into between Nizam Sugars Limited (NSL) and Delta Paper Mills (DPM) - Orders - Issued.

---

**PUBLIC ENTERPRISES (I) DEPARTMENT**

**G.O.Ms. No. 3** **Dated: 15-07-2008.**

**ORDER:**

A House Committee of the Andhra Pradesh Legislature was constituted to enquire into the irregularities by the private management of Nizam Sugars Limited.

2. The House Committee submitted its report containing its findings and recommendations.

3. As part of the Pubic Enterprises Reforms Programme, Government equity in four units of Nizam Sugars Limited was disinvested and a Joint Venture agreement was concluded between Nizam Sugars Limited and Delta Paper Mills Limited for the management of the four units under a Joint Venture Company called as Nizam Deccan Sugars Limited.

4. The Government having considered the report of the House Committee and the advise tendered by the Learned Advocate General, have decided to renegotiate the terms and conditions of the Joint Venture Agreement entered into between Nizam Sugars Limited and Delta Paper Mills Limited along with other connected issues brought out in the House Committee Report.

5. In order to renegotiate the terms and conditions of the Joint Venture Agreement between Nizam Sugars Limited and Delta Paper Mills and agree upon terms which are fair and mutually advantageous to both the parties in the long run, Government have decided to constitute a Committee of officials for this purpose.

6. The Committee of officials shall comprise of the following:

1. Principal Secretary, Pubic Enterprises Department - Convener
2. Principal Secretary, Industries & Commerce Department – In-Charge of Sugar industry - Member
3. Principal Secretary, Finance Department - Member
4. Secretary (Legal Affairs), Law Department - Member

7. This Committee will be assisted by Shri Narsimha Murthy, Financial Expert and Consultant. The Committee will also avail the services of a legal expert/consultant who will be appointed in consultation with the Law Department and the learned Advocate General.

8. The terms and conditions for availing the services of the above experts and the remuneration to be paid to them will be determined by the Public Enterprises Department in consultation with Finance and Law Department and orders for the same will be issued separately.

: 2 :

9. The Committee shall take all the steps to renegotiate the terms and conditions of the Joint Venture Agreement between Nizam Sugars Limited and Delta Paper Mills Limited and all other issues connected there with and incidental thereto.

10. This order issues with the concurrence of Finance Department vide their U.O. No. 6000/365/Expr. I&C/2008, Dt. 7-7-2008.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

**S. BHALE RAO,**
**PRINCIPAL SECRETARY TO GOVERNMENT**

To
All the Members of the Committee.

Copy to:
The Chief Secretary to Government, A.P., Hyderabad
The Principal Secretary to Chief Minister.
The Special Secretary to Chief Minister.
The Managing Director, Nizam Sugars Limited, Hyderabad.
The Advocate General, High Court of Andhra Pradesh, Hyderabad.

//FORWARDED:BY:ORDER//

SECTION OFFICER

LCQ No.5125 (Starred)

By Sarvasri
Kandula Lakshmi Durgesh Prasad,
Gundumala Thippe Swamy, and
Gidugu Rudra Raju. MLCs.,

Will the Minister for Handlooms and Textiles be pleased to state :

QUESTION:-

a) the measures being taken to create man days to provide employment to the handloom weavers in the State;

b) the amount of subsidy being given on electricity used for powerlooms; and

c) whether there are any proposals to enhance pension being given at present to Handloom Weavers ?

Dr. P. Shankar Rao
M- H & T.

INDUSTRIES AND COMMERCE (TEX) DEPARTMENT

ANSWER:-

(a) The Government have issued orders directing all the Departments to place their cloth requirements to APCO to ensure continuous employment / man days to handloom weavers in the State.

(b) State Government is providing 50% Power Tariff Concession to provide relief in power tariff and reduced unit rate from Rs.1.74 ps to Rs.0.87 ps per unit for powerloom units upto 5 HP load capacity.

**LCQ No.5085 (Starred)**

Given notice by:
Sarvasri Arikala Narsa Reddy,
Venkata Siva Reddy Mundla,
Bommidi Narayana Rao, M.L.Cs.

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:

**QUESTION**

a) Whether the Government ordered an enquiry against the various Municipal Commissioners on allegations of corruption and irregularities;

b) If so, details of such Commissioners along with nature of allegations and stage of enquiries;

c) whether all the Commissioners have been exonerated from the allegations and enquiries ; and

d) if so, the reasons therefor ?

**MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (Vig.I (2)) DEPARTMENT**

Sri M. Mahesdhar Reddy, M-MA&UD

**ANSWER**

a) Yes Sir,

As and when prima facie case is established involving corruption / irregularities, action is being taken against Municipal Commissioners as per rules.

b) Action is being taken against 50 Municipal Commissioners based on ACB reports, against 55 Municipal Commissioners based on Vigilance & Enforcement recommendations and against 65 Municipal Commissioners on the basis of Departmental enquiry.

c) No Sir,

d) Does not arise.

**LCQ NO. 5220 (Starred)**

Given Notice by:
Sri Ponguleti Sudhakar Reddy,
Sri Kanukula Janardhan Reddy, M.L.Cs.,

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state :

| | |
|---|---|
| a) | The quantum of funds received from the Japan Bank for the modernization of Hyderabad, including the Outer Ring Road; and |
| b) | the number of persons affected due to this modernization and compensation paid ? |

MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT ($I_1$) DEPARTMENT

Sri M. Maheedhar Reddy
M-MA&UD

**ANSWER**

| | |
|---|---|
| a) | Sir,<br>No funds have been received from Japan Bank for modernization of Hyderabad. However Japan International Co-operation Agency has sanctioned Rs.3124 Crores as a loan for construction of Outer Ring Road from Patancheruvu to Pedda Amberpet. |
| b) | 3098 persons have been affected due to construction of Outer Ring Road and an amount of Rs.299.61 Crores was paid as compensation to the land losers besides allotment of land to an extent of 2,91,100 Sq. Yards as Plot compensation. |

LCQ No.5371(Starred).

By S/Sri
Puvvada Nageswara Rao,
Jalli Wilson,
MLCs,

WILL THE MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION BE PLEASED TO STATE:

QUESTION

a) whether there is any proposal to construct Nakkalagandi Lift Irrigation Project to provide water to 3.50 lakh acres and also drinking water to the public in Nalgonda District ;

b) whether it is also a fact that the estimates have been prepared for the construction of the said project ; and

c) if so, the time by which works will be started ?

Sri P. Sudarshan Reddy
M - Major & Medium Irrigation.

ANSWER

a) Yes, Sir.

b) & (c) The Detailed Project Report of the Scheme is under preparation.

136

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**
**FOURTEEN SESSION, 2011**

**LCQ No.5054(S)**

**Given Notice by**
By **SRI KANDULA LAKSHMI DURGESH PRASAD,**
**SRI KANUKULA JANARDHAN REDDY,**
**SRI GUNDUMALA THIPPE SWAMY, MLCs**

Will the Minister for Indira Kranthi Patham, Pensions, Self Help Groups & Women Development, Child Welfare & Disabled Welfare, Juvenile Welfare be pleased to state:

## QUESTION

a) whether it is a fact that the Sabla Scheme is being implemented with an objective of providing nutritious food and employment training to boys and girls in the State; if so, the details thereon; and

b) the manner in which funds are being mobilised for the said Scheme?

**DEPT. FOR WOMEN, CHILDREN, DISABLED AND SENIOR CITIZEN (ICDS.A1)**

Smt. P. Sunitha Laxma Reddy
M – WCD&SC.

## ANSWER

a) Government of India launched the SABALA Scheme on 14-11-2010. The Scheme is being implemented in 7 districts viz., Mahaboobnagar, Chitttoor, Adilabad, Visakhapatnam, West Godavari, Ananthapur and Hyderabad in AP for providing nutritious food to out of school Adolescent girls in the age group of 11-14 years and all girls in 15-18 years age group. Each Adoloscent Girl will be provided training for development of life skills and Vocational trainings.

b) For providing nutritious food, Central and State Share is shared on 50: 50 basis. Centre is providing 100% funds for training.

LCQ No. 5082 (STARRED) By Sarvasri
Nimmakayala China Rajappa,
Bommidi Narayana Rao,
Mallula Lakshmi Narayana,MLCs.,

Will the Minister for Mines and Geology be pleased to state:

QUESTION

a) the details of the laterite mines allotted to Maheshwari Minerals, Parameswari Minerals and others at Vanthada, East Godavari District;

b) whether it is a fact that about Rs.100 Crores have been paid to Railway Department for the transportation of lakhs of tones of laterite mines during last six years;

c) whether the District Collector has recommended to cancel all mining licences at Vanthada due to several irregularities; and

d) if so, the action taken in this regard?

Smt. G. Aruna Kumari – M – Mines & Geology

ANSWER

a) No Mining Lease was granted to Maheshwari Minerals and Parameswari Minerals. List of Mining Leases for Laterite granted to others is placed on the table of the House.

b) Yes, Sir.

c) Yes, Sir.

d) The Government has already initiated action for cancellation of mining leases as per the provisions under Mines & Minerals (Development & Regulation)Act,1957 and Mineral Concession Rules,1960.

(8)

STATEMENT SHOWING THE LIST OF MINING LEASES GRANTED FOR LATERITE IN VANTHADA VILLAGE

| Sl.No | Name of the lessee Sarvasri | Location of Extent | Grant Particulars (G.O.No.& Date), Duration of Lease | Period of Lease. |
|---|---|---|---|---|
| 1. | S.Soban Babu (lease-I) | 10/P,11/P/ Vanthada 12.399 Hects | G.O.Ms.No.109, Dt.29-4-04, 20 years | 7-5-2004 to 06-05-2024 |
| 2. | S.Soban Babu (lease-II) | 19/1, 19/2,3 Vanthada 4.434 Hect | G.O.Ms.No.110, Dt.29-4-04 20 years | 7-5-2004 to 6-5-2024 |
| 3. | S.Soban Babu (lease-III) | U.S.H.P Vanthada 67.599 Hectares | G.O.Ms.No.283, Dt.27.10.07 20 years | 17-9-2008 to 16-09-2028 |
| 4. | U.Venkata Ramana (lease-IV) | 9/1,9/3, 26/1,27/2 Vanthada 4.447 Hect | G.O.Ms.No.139, Dt.9.6.08 20 years | 4.12.2008 To 3.12.2028 |

Smt.GALLA ARUNA KUMARI,
HON'BLE MINISTER FOR MINES & GEOLOGY.

LCQ No.5013 (Starred) Given by Sri Jupudi Prabhakara Rao, MLC.,
Sri K.R. Amos, MLC.,
Sri Puvvada Nageswara Rao, MLC.,

Will the Minister for Social Welfare be pleased to state:

QUESTIONS:

a) the number of wardens identified to have been resorting to corruption in the raids conducted by the Anti-Corruption Bureau recently on several welfare hostels in the State; and

b) the steps being taken to prevent corruption in the welfare hostels ?

Sri Pithani Satyanarayana – M-S.W.

SOCIAL WELFARE (SER.III.1) DEPARTMENT

ANSWER:

a) Twenty Nine (29) sir.

b) (1) Team of officers have been constituted from the O/o. the Commissioner of Social Welfare, and surprise inspections have been taken up.

(2) The Deputy Directors (SW) / Joint Directors (SW) in the Districts were directed to inspect hostels frequently and verify the attendance particulars, staff verification and quality of food being served to the boarders.

(3) Efforts are being taken to supply provisions to hostels from civil supplies corporation so that lot of money will be saved and the same will be utilized for better menu.

LCQ.No.5092 (STARRED)

Notice given by
Sarvasri
Dadi Veerabhadra Rao
Nimmakayala China Rajappa,
Bommidi Narayana Rao MLC's

Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

**QUESTION**

a) The hurdles in getting Polavaram Project declared as National Project;

b) The details of estimates and amount spent so far for the Polavaram Project; and

c) Progress of the works done along with relevant expenditure particulars?

Sri P Sudarshan Reddy
M- M&M Irrigation

**ANSWER**

a) Yes Sir, the proposal for declaring Indira Sagar Polavaram Project as National Project is under consideration of Government of India.

b) The estimated cost of the Project is **Rs.16010.45 Crores** and the expenditure so far is **Rs.3589.974 Crores**.

c) The component wise progress of ISPP works are as follows:

**Progress:**

| | | |
|---|---|---|
| Head works | ----- | 12.70% |
| Left Main Canal | ----- | 42.00% |
| Right Main Canal | ------ | 61.00% |

Cont.page.'2'

**L.C.Q.No. 5384 (Starred)**

**Notice given by:**
**Sri S.Jagadeeswar Reddy, M.L.C.,**

Will the Minister for Municipal Administration & Urban Development be pleased to state:

a. Whether there is any proposal to upgrade the Mahaboobnagar Municipality into Municipal Corporation; and

b. If so, the border villages likely to be merged with the Corporation?

**MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (ELEC.I) DEPARTMENT**

Sri M. Maheedhar Reddy
M-MA&UD.

**ANSWER**

a. No Sir;

b. Does not arise.

## PAPERS LAID ON THE TABLE

MR.CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

A copy of the 31st Annual Report and Accounts of the Leather Industries Development Corporation of Andhra Pradesh, for the year 2003-2004, as required under Section 619-A(3) of the Companies Act, 1956, along with reasons for delay.

Now I will take up the Short duration discussion on the problems of Weavers in the State.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, క్వశ్చన్ అవర్ జరగడం లేదు. క్వశ్చన్ అవర్ జరగకపోవడం చాలా బాధగా ఉంది.

శ్రీ కె.ఆర్. ఆమోస్ (సికింద్రాబాద్) : అధ్యక్షా, శ్రీకృష్ణ కమిటీ ఇచ్చిన నివేదికలోని 8వ ఛాప్టర్ మీద ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడం జరిగింది. దాని మీద తగిన చర్య తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: I will examine.

SRI K. YADAVA REDDY ( Ranga Reddy): Sir, "as per the News paper reports, Justice B.N. Sri Krishna Committee vide its report submitted to the Government of India recommended vide VIII Chapter of the Report that the Elected Representatives of the Telangana Region should be counselled against their demand for separate statehood to the Telangana Region"అని ఆ రిపోర్టు వ్రాసినట్లు వార్తలు వచ్చాయి. This involves the very honour and prestige of this august House as such we indeed request you to kindly come to our protection. I also request you to kindly examine such reports and take necessary action into the matter.

MR. CHAIRMAN: I will examine. Now I will take up the Short duration Discussion on problems of Weavers in the State.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేనటువంటి పరిస్థితులలో సభ ఉంటే ఎలా? రాష్ట్ర ఆస్తిని, రాష్ట్ర సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా మన మీద ఉంది కాబట్టి మేము ముందు నుండి జె.ఎల్.సీ కోసం డిమాండ్ చేస్తున్నాం. ప్రయివేటు వ్యక్తులకు కేటాయించిన ప్రభుత్వ భూములు ఏవైతే ఉన్నాయో అవి సద్వినియోగం అవుతున్నాయా? లేదా అని పరిశీలన చేయాల్సిన బాధ్యత లెజిస్లేచర్‌కు ఉంది. ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది కాబట్టి కనీసం అకౌంటబిలిటీ అనేది మనకు కూడా ఉంది సార్. ఈ విషయంలో శాసన సభకు, శాసన మండలికి బాధ్యత ఉంది. సభ్యుల హక్కులను హరించే విధంగా పరిస్థితి ఉంటే ఎలా? ప్రభుత్వం కేటాయించిన భూములు కాని, ఆస్తులు కాని ఎక్కడైతే దుర్వినియోగం అవుతున్నాయో, వాటిని మనం పట్టుకోవాలి. పట్టుకొని వాటిని రద్దు చేయాల్సిన అవసరం ఉంది. దుర్వినియోగం అవుతున్న భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ, ఏజెండాలో మూడు ఐటెమ్స్ ఉన్నాయి. ముందుగా ఐటెమ్ నెం.1 గురించి డిస్కస్ చేద్దాం. The Government is ready for discussion also.

05.250311/ఉ.11.20
కెఎన్ఏ/కెఎమ్

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ప్రభుత్వం డిస్కషన్‌కు సిద్ధంగానే ఉన్నది. కానీ, ఈ సభలో కూడా వివిధ సందర్భాలలో దీనిపై చర్చ జరుగుతూనే ఉన్నది. ఈ విధంగా చర్చిస్తూపోతే దాని తాలూకు ఫలితాలు కూడా ఉండాలి కదా! అయితే, ఆ చర్చల విషయమై ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? గతంలో డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు ఉన్నప్పుడు కూడా అనేక సందర్భాలలో ఈ విషయమై మాట్లాడాము. ప్రభుత్వం ఇచ్చిన భూములు సద్వినియోగం కావడం లేదు, దుర్వినియోగం అవుతున్నాయి, వాటిని పరిశీలన చెయ్యవలసిన అవసరమున్నది కాబట్టి హౌజ్ కమిటీ వెయ్యండి, మేము చూస్తాము అని గతంలో చాలాసార్లు చెప్పడం జరిగింది. ఇవాళ కూడా మేము అదే అడుగుతున్నాము. లక్షలాది ఎకరాలు ఇచ్చిన తరువాత అవి పనిచేస్తున్నాయో లేదో, వినియోగంలోకి వచ్చాయో లేదో చూడవలసిన బాధ్యత మనమీద లేదా సార్? కాబట్టి దీనిమీద హౌజ్ కమిటీ గానీ, జాయింట్ లెజిస్లేచర్ కమిటీ గానీ వెయ్యడానికి ఈ ప్రభుత్వం ముందుకు రావాలని మీ ద్వారా కోరుతున్నాము.

(అంతరాయం)

శ్రీ వై. శివరామిరెడ్డి ( అనంతపూర్ ) : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, గతంలో రాజశేఖరరెడ్డి గారు ఉన్నప్పుడు కూడా ఈ విషయంపై మాట్లాడాము, దానిపై ఏమి చర్యలు తీసుకున్నామని అడిగారు. మరి ఇప్పుడు చర్చ జరిగితేనే కదా దానిపై ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పగలిగేది. చర్చ జరిగిన తరువాత పూర్తిగా శాటిఫై కాకపోతే ప్రభుత్వం స్పందిస్తామని ఇప్పటికే చెప్పడం జరిగింది. కాబట్టి దయచేసి చర్చకు గౌరవ సభ్యులు యాక్సెప్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను. సభా గౌరవాన్ని పాటించవలసిన బాధ్యత అందరిపైనా ఉన్నది. చర్చ జరిగిన తరువాతే ఏదైనా చర్య తీసుకోవాలి కాబట్టి ముందు చర్చకు అంగీకరించవలసిందిగా గౌరవ సభ్యులను తమ ద్వారా కోరుతున్నాను.

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి 'We want JLC' అంటూ నినాదాలిస్తుండగా, ట్రెజరీ బెంచెస్ సభ్యులు కూడా తమ తమ స్థానాలలో లేచి నిలబడి 'We want discussion' అంటూ నినాదాలివ్వసాగారు.)

MR.CHAIRMAN: I am repeatedly telling the House. My final appeal to all the Members kindly allow me to conduct the Business as per the Agenda. The House is not in order. I am going to adjourn the House.

Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a.m. on Saturday, the 26th March, 2011.

(Then the House adjourned at 11.24 a.m. to meet again at 10.00 a.m i.e. on Saturday, the 26th March, 2011)